విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

కాగజ్‌నగర్ : పట్టణంలోని వార్డు నెంబర్ 7 సంజీవయ్యకాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయిల్ల వారి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు ఆయిల్ల శంకర్ మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఈ బాటిల్స్ అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం తమ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక పెద్దవాగు రోడ్‌లో ఉన్న మోక్షధాంకు అంత్యక్రియలతో పాటు అనంతరం నిర్వహించే కార్యక్రమాలకు వెళ్లే వారి కోసం ఉచితంగా ఆటో సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దుర్గం ఆనంద్, ఉపాధ్యాయులు శ్రీలత, మాజీ కౌన్సిలర్ ఎల్లేష్, అటెండర్ లక్ష్మి పాల్గొన్నారు.



31లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలి

నిర్మల్ రూరల్ : ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరూ ఈనెల 31లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలో 17906, గ్రామీణ ప్రాంతాలలో 6680 దరఖాస్తులను రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్నట్టు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31లోపు లే అవుట్‌ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు. గడువు ముగిసిన తర్వాత మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉండదని, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.



చిగురించిన ఆశలు..!

- ఆదిలాబాద్‌లో విమానాశ్రయంపై సీఎం భరోసా
- అసెంబ్లీలో ప్రకటనతో జిల్లావాసుల్లో ఆసక్తి
- అనుకూలంగా ఉన్న భూమి..పూర్తయిన సర్వేలు
- అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత అభివృద్ధికి ఆస్కారం

ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం నిర్మాణంపై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతన విమానాశ్రయాలను మంజూరు చేయగా.. తొలి విడతలో జిల్లాకు అవకాశం దక్కలేదు. వరంగల్ జిల్లా మామునూరులో మంజూరు కాగా.. ఆదిలాబాద్ జిల్లాను విస్మరించడంతో జిల్లావాసుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. అన్ని అనుకూలతలు ఉన్నప్పటికీ వెనుకబడిన ఈ ప్రాంతంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కనబరుస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్‌కు విమానాశ్రయం మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రెండో విడతలో ఆదిలాబాద్‌కు విమానాశ్రయం తీసుకొస్తానని సాక్షాత్తు అసెంబ్లీలో ప్రకటించడంతో జిల్లావాసుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఇక్కడ విమానాశ్రయం లేదంటే ఏయిర్‌స్ట్రిప్ నిర్మాణానికి అనుకూలతలు ఉండగా.. అవసరమైన భూమి కూడా సిద్ధంగా ఉండటం కలిసొచ్చే అంశంగా మారుతోంది. జిల్లావాసులు సైతం విమానాశ్రయం నిర్మాణంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


ఆదిలాబాద్‌లోని విమానాశ్రయ స్థలం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రానికి ఆదిలాబాద్ జిల్లా ముఖద్వారంగా ఉండగా..ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపేందుకు అనువైన ప్రాంతంగా చెప్పవచ్చు. వాణిజ్య, వ్యాపార పరంగా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాల్లో విమానశ్రయం లేదంటే ఏయిర్‌స్ట్రిప్ నిర్మించడానికి అనుకూలంగా ఉందని పలు సర్వేలు తేల్చాయి. ఇక్కడ రక్షణ రంగానికి చెందిన భూమి సిద్ధంగా ఉండటంతో 2013లో ఇక్కడ ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగింది. రక్షణశాఖ అధికారులు సైతం ఇక్కడకు వచ్చి భూమిని పరిశీలించారు. ఏయిర్‌ఫోర్స్ స్టేషన్ ఏర్పాటుచేస్తే త్రివిధ దళాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు రక్షణ పరంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి దోహదం చేస్తుంది. అప్పట్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు భూ సేకరణ చేపట్టగా ఇక్కడ సిద్ధంగా ఉన్న 369 ఎకరాలతో పాటు ఈ స్టేషన్ ఏర్పాటు కోసం అదనంగా మరో 1500 ఎకరాల వరకు అవసరం ఉంటుందని సూచించగా.. అధికారులు చుట్టు పక్కల ప్రాంతాల్లో సర్వే చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో భూసేకరణకు అవసరమైన ప్రక్రియను సిద్ధం చేశారు. ఏవియేషన్ అధికారులు ఇప్పటికి సుమారు నాలుగు సార్లు జిల్లాకు వచ్చి పరిశీలన చేపట్టారు. ఈ మైదానం చుట్టుపక్కల ఎత్తైన నిర్మాణాలను తొలగించాలని సూచించినట్లు తెలిసింది. కానీ తర్వాత క్రమంలో ఈ ప్రక్రియలో పురోగతి కనిపించకపోవడంతో జిల్లావాసులు నిరాశలో ఉన్నారు.

సీఎం ప్రకటనతో ఆసక్తి..!

ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు విషయమై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడంతో జిల్లావాసుల్లో ఆసక్తి నెలకొంది. విమానాశ్రయం మంజూరైతే జిల్లా వాసులకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు ప్రయాణించడంతో పాటు వాణిజ్యపరంగానూ దోహదం చేస్తుందని తెలుస్తోంది. దీంతో అనేక ఏండ్లుగా జిల్లావాసులు మాకు విమానం ఎప్పుడొస్తుందా అనే ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఈ అంశం ప్రధాన చర్చగానూ మారుతోంది. ఇటీవల తొలి విడతలో జిల్లాకు మంజూరు కాకపోవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య రాజకీయంగానూ మాటల యుద్ధం సాగింది. విమర్శలు, ప్రతి విమర్శలతో కొన్ని రోజుల పాటు రాజకీయం వేడెక్కింది. తాజాగా ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడంతో జిల్లావాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

ప్రస్తుతం జిల్లావాసులు విమానం ఎక్కాలంటే హైదరాబాద్‌కు 300కిలోమీటర్లు లేదంటే నాగ్‌పూర్‌కు 200కిలో మీటర్లు ప్రయాణించి వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే అందుబాటులోకి వస్తే దేశీయంగానూ ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది. జిల్లా అభివృద్ధికి మరింత దోహదం చేయనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గిరిజనులకు సరుకుల పంపిణీ



నవతెలంగాణ-తాండూర్

బాహ్య ప్రపంచానికి దూరంగా ఆటవిక జీవితం గడుపుతున్న గిరిజనులకు అండగా ఉంటున్నారు మాదారం ఎస్సై సౌజన్య. మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న అబ్బాపూర్, నర్సాపూర్, బెజ్జాల, మీర్సాయిగూడెం, బోడగూడెం, హాసన్‌మాడ, రామ్‌గూడెం గ్రామాల గిరిజనుల ఆర్థిక, సామాజిక, విద్యా అవసరాలను గుర్తించి పోలీస్ అధికారుల సహకారంతో తోడ్పాటు అందిస్తున్నారు. సీఐ కుమారస్వామి ప్రోత్సాహంతో ఎస్సై రాబిన్ హుడ్ ఆర్మీ ఎన్జీవో సహకారంతో మూఢనమ్మకాలు, వ్యసనాల పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. నాటుసారా, గంజాయి వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎన్జీవోల సహకారంతో గిరిజన గ్రామాల్లో ఇప్పటికి మూడుసార్లు సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శనివారం కూడా సరుకుల పంపిణీ చేపట్టారు. దీనికి మంచిర్యాల డిసిపి భాస్కర్, ఎసిపి రవికుమార్ హాజరై అభినందించారు.

తమ్ముడికి సెంట్రల్ జాబ్, అన్నకు స్టేట్ జాబ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని అగ్రజ టౌన్‌షిప్‌కు చెందిన మొట్టె లింగవ్వ-నరేంద్రప్రసాద్ కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. తండ్రి, ఇద్దరు కొడుకులు ప్రభుత్వ కొలువులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న కుమారుడు ప్రశాంత్ కుమార్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సీజీఎల్ ఇటీవల వెల్లడించిన ఫలితాల్లో ట్యాక్స్ అసిస్టెంట్ ఆఫీసర్స్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ విభాగంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. పెద్ద కుమారుడు ప్రసన్నకుమార్ డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాడు. తండ్రి నరేంద్రప్రసాద్ తలమడుగు మండలం పల్లి-బి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇద్దరు కుమారులు ఒకరు కేంద్ర, మరొకరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తోటి స్నేహితులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.


అభివృద్ధి పనులకు భూమి పూజ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో సిసి రోడ్డు, మురికి కాలువ నిర్మాణ పనులను శనివారం డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. మండలానికి సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి కోటీ60లక్షలు మంజూరు చేసిన మంత్రి సీతక్క, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌కు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోక గణేష్‌రెడ్డి, బాబన్న, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకట్, దూస నర్సిములు, నీరట్ లచ్చన్న పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-ముధోల్

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సంజీవ్ అన్నారు. ఐకెపి కార్యాలయంలో శనివారం మానవ అక్రమ రవాణా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చట్టంపై అన్ని గ్రామాల్లో వీఓఏలకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో శివకుమార్, ఎపిఎం గురుచరణ్, ఏపీవో శిరీషారెడ్డి, సీసీలు సూర్యకాంత్, వందేమాతరం, పోశెట్టి, గోదావరి, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు

ఏఐ బోధనతో సామర్థ్యాలు మెరుగుదల

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఏఐ బోధనలతో ప్రాథమిక పాఠశాల్లోని 3 నుంచి ఐదవ తరగతి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఆస్కారం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం పట్టణంలోని తాటిగూడ ప్రైమరీ, ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ఏఎక్స్ఎల్ ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా తల్లిదండ్రులకు ఏఐ ద్వారా అందించే బోధనల గురించి తెలియజేశారు. వారికి ఉన్న సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా పాఠాల బోధన, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికతను వినియోగిచంకుంటూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేలా ప్రభుత్వం ఏఐ బోధనలను ప్రవేశ పెట్టిందన్నారు. జిల్లాలో 8 ప్రైమరీ పాఠశాలను గుర్తించామన్నారు. తొలుత నాలుగు పాఠశాలల్లో ప్రారంభిస్తున్నామని, సోమవారం మరో నాలుగు పాఠశాలల్లో ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. 3 నుంచి 5 తరగతి విద్యార్థులు లాంగ్వేజ్, మ్యాథ్స్ బోధనలు చేస్తారన్నారు. స్టెప్ ఫౌండేషన్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకొని ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా బోధనలు జరుగుతాయన్నారు. విద్యార్థుల్లోని లోపాలను గుర్తించి వాటిని సరి చేయడానికి గైడ్ టీచర్ కూడా ఉంటారన్నారు. భవిష్యత్తులో దీనిపై మంచి రిజల్ట్ వస్తాయని, ఎఫ్ఎల్ఎన్‌లో మంచి ప్రతిభకూడా చూపుతారన్నారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ఎంఈఓ సోమయ్య, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్లు సుజాత్‌ఖాన్, శ్రీకాంత్‌గౌడ్, హెచ్ఎం నారాయణ పాల్గొన్నారు.


కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థికి సూచన చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

తలమడుగు : మండలంలోని ఖోడద్, దేవాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) విద్యను శనివారం ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియ డీఈఓ ప్రణీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై పరిజ్ఞానాన్ని పెంచేందుకు ఏఐ విద్యను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మూడవ తరగతి నుండి ఐదో తరగతి వరకు విద్యార్థులకు కంప్యూటర్ల సాయంతో ఏఐ పాఠాలు అందించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్రావ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, శ్రీనివాస్, లచ్చన్న పాల్గొన్నారు.


తలమడుగులో ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియ

దేవాపూర్‌లో మొరాయించిన కంప్యూటర్లు

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని అమలు చేయగా దేవాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నెట్ కనెక్షన్ లేక కంప్యూటర్లు తెరచుకోలేదు. ట్రైనీ కలెక్టర్, విద్యాధికారి కంప్యూటర్లను ఓపెన్ చేసేందుకు గంట సమయం పట్టింది. మొదటి రోజే ఈ విధంగా ఉండడంతో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎలా అందిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. ఏఐ విద్యను అందించేందుకు ఏర్పాట్లు బాగున్నప్పటికీ కంప్యూటర్ శిక్షకులు లేకపోవడంతో సాంకేతిక విద్య ఎలా అందుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

యువ కార్మికుల చేరికలతో బలపడుతున్న సీఐటీయూ



నవతెలంగాణ-మందమర్రి

యువ కార్మికుల చేరికతో యూనియన్ బలపడుతోందని సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సొంతింటి కల, ఇతర సమస్యల మీద చేస్తున్న పోరాటాలను గమనించిన కార్మికులు పెద్ద ఎత్తున చేరుతున్నారు. శనివారం కెకె -5 గని ఫిట్ సెక్రటరి సంకె వెంకటేష్ ఆధ్వర్యంలో యువ కార్మికులకు సూరజ్, నరేందర్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామన్నారు. టీబీజీకేఎస్ ఉన్నప్పుడు స్ట్రక్చర్ సమావేశాలు జరగకపోతే ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను విమర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు గతంలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన రెండు ఏరియాల్లో స్ట్రక్చర్ సమావేశాలు ఎందుకు పెట్టలేదో వారే ఆత్మ విమర్శ చేసుకొని కార్మికులకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏరియాలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గనులలో జరుగుతున్న ప్రమాదాల తీరుపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఆదర్శ్, విద్యాసాగర్, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలపై మెమోరాండం ఇస్తే డ్యూటీ ఆపడం దుర్మార్గం



నవతెలంగాణ-నస్పూర్


శ్రీరాంపూర్ పరిధిలోని ఎస్ఆర్పి ఓసిపిలో పని చేస్తున్న హౌస్ డిస్మాంటలింగ్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, సీఎం పిఎఫ్ అమలు చేయాలని ఏరియా జిఎంకు మెమోరాండం ఇస్తే కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలతో కాంట్రాక్టర్ డ్యూటీలకు అప్పడం దుర్మార్గమైన చర్య అని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలో మాట్లాడుతూ కార్మికులకు టెండర్ ప్రకారంగా రావాల్సిన కనీస వేతనం అన్ స్కిల్డ్ వేతనం రూ.526, బోనస్ కలిపి ఇవ్వాల్సిన కాంట్రాక్టర్ కేవలం రూ.440 మాత్రమే కార్మికులకు చెల్లిస్తున్నారని, దీనిపై అనేక దఫాలుగా అధికారులకు మెమోరాండం ఇచ్చామని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 8న ఏరియా జిఎంకు మెమోరాండం ఇచ్చామన్నారు. ఇది తెలుసుకున్న కాంట్రాక్టర్ కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతు, కార్మికులను డ్యూటీకి రానివ్వడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెరోజ్‌ఖాన్, ప్రేమ్‌కుమార్, గిరిష్, తేజ, సంపత్, వినోద్, వంశీ, సాయి, వెంకటేష్, సంతోష్, ప్రశాంత్, కార్తీక్ పాల్గొన్నారు.

ముగ్గురు నకిలీ రిపోర్టర్లపై కేసు

నవతెలంగాణ-తాండూర్

మీడియా పేరు చెప్పి ప్రయివేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్‌ను రూ.10వేలు డిమాండ్ చేసి బెదిరించిన కేసులో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ దేవయ్య తెలిపారు. బెల్లంపల్లిలో కృష్ణ మందిర్ లైన్‌లో గల నిత్యా పిల్లల హాస్పిటల్‌కు నవాబ్, శంషాద్ అహ్మద్ మరో వ్యక్తితో కలిసి వెళ్లి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లమని చెప్పి డాక్టర్‌ను డబ్బులు డిమాండ్ చేశారు. డాక్టర్ డబ్బుల విషయం తమకు సంబంధం లేదని, మేనేజ్మెంట్ వారికి కలవాలని చెప్పారు. దీంతో సదరు ముగ్గురు వ్యక్తులు హాస్పిటల్ మేనేజ్మెంట్ కొమురవెల్లి సంతోష్‌ను కలిసి రూ.10 వేల కావాలని డిమాండ్ చేశారు. తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో వారు సంతోష్‌తో గొడవకు దిగారు. సంతోష్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు దేవయ్య తెలిపారు.

మధ్యవర్తుల వ్యవస్థపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో పెరుగుతున్న మధ్యవర్తిత్వ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ, టిఏజీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఏవో మధుకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీవో కార్యాలయంలో చలాన్ ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వాహనాల రిజిస్ట్రేషన్ కొరకు, లైసెన్సుల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆర్టిఓ కార్యాలయం వెళ్తే బ్రోకర్ ద్వారా రావాలని, వారి ద్వారానే రిజిస్ట్రేషన్ కానీ లైసెన్స్ కానీ ఇస్తామని వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. వేరే అవకాశం లేక బ్రోకర్ వ్యవస్థతోనే లైసెన్స్, రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. దీంతో జిల్లాలోని అమాయక ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయ ఆవరణలో వాహనాలు ట్రయల్ చేయడానికి రూ.500 వసూలు చేస్తున్నారని, ఇది కార్యాలయ ఆవరణ లోపల జరిగినప్పటికీ అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
ఆదిలాబాద్-నిర్మల్
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

మధ్యాహ్న భోజనానికి వంట సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-జైనథ్



ఉమ్మడి మండలంలోని పాఠశాలలకు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నుండి శనివారం ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు వంట సామాగ్రి పాత్రలను పంపిణీ చేశారు. అందులో భాగంగా ఉమ్మడి మండలంలో 64 పాఠశాలుండగా అందులో 57 పాఠశాలలకు వంట సామాగ్రిని పంపిణీ చేశారు. మిగతా ఏడు పాఠశాలలకు రానున్న రోజుల్లో వంటసామాగ్రిని పంపిణీ చేయనున్నట్లు మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రభుత్వం వాటిని దృష్టిలో ఉంచుకొని వంట సామాగ్రిని అందించిందన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం మద్ది లక్ష్మన్న, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఉదయ్ కిరణ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్‌ని సార్క్ నేషన్స్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి ఉదయ్ కిరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించారు. సార్క్ హ్యూమన్ రైట్స్ చేసే కార్యక్రమాలు హ్యూమన్ వైలెన్స్, చైల్డ్ ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్ ఈక్వాలిటీ, చట్టాలు, ఉమెన్ ఎంపవర్మెంట్ వాటి గురించి చర్చించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా చైర్మన్ రాజ్ సిద్ధార్థ, సభ్యులు ఆలం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

భానుడి ప్రతాపం..

- బయటకు వచ్చేందుకు జంకుతున్న ప్రజలు
- 40 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రత



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మార్చి నెల రెండవ వారంలోనే ఎండలు రోజురోజుకు పెరుగుతుంటంతో జనం విలవిల లాడుతున్నారు. ఉదయం నుంచే భానుడు తన ప్రతం చూపుతుంటటంతో జనాలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ప్రజలు కూడా వారి పనులు, నిత్యావసరాలను మధ్యాహ్నంలోపు ముగించుకొని ఇంటికి చేరుకుంటున్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం సైతం పాఠశాలలకు ఒంటి పూట బడులకు శ్రీకారం చుట్టింది. మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో ఎలా ఉండబోతోందో ఊహించుకోవచ్చు. ఎండలవల్ల వ్యవసాయ, ఉపాధిహామీ పనులకు వెళ్లే వారు జంకుతున్నారు. మరోవైపు కూలీ నాలీ చేసి తమ కుటుంబ పోషణ చేసే వారు పెరుగుతున్న ఎండకు పనులకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు పెరుగుతున్న ఎండల వలన భూగర్భజలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. మార్చి రెండవ వారంలోనే 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంటడంతో జనాలు బెంబెలెత్తిపోతున్నారు. వైద్యులు కూడా ఎండల తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేసమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. నీళ్ల బాటిల్ తమ వెంట ఉంచుకోవాలని, తలకు తువల కట్టుకోవాలని సూచిస్తున్నారు.

శనగల కొనుగోలు ప్రారంభం



నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో సహకార సొసైటీ ఆధ్వర్యంలో శనివారం శనగ కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. మొదటగా రైతులను సన్మానించారు. అనంతరం తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయా మండల కేంద్రాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో తహసీల్దార్, ఎంపీడీఓలతో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ పంటలను ప్రభుత్వానికి అమ్ముకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వం అన్నారు. సహకార సంఘం సొసైటీ ప్రభుత్వ మద్దతు ధర.5650 ప్రకటించి శనగలను కొనుగోలు చేస్తుందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మంచి పథకం అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు నలందప్రియ, లక్ష్మి, ఎంపీడీఓలు గోపాల కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, సొసైటీ సీఈఓ కేశవ్, మండల నాయకులు కృష్ణ, సంతోష్, గోవర్ధన్ రెడ్డి, నరేష్, రామన్న యాదవ్, రమణ, ధనుంజయ్, రఘు, మహేందర్, నారాయణ, గంగాన్న సొసైటీ డైరెక్టర్లు ఉన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలో పీఏసీఎస్‌లో శనివారం చైర్మెన్ సాబ్లే కిషోర్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరానికి 6.29 క్వింటాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజాన్, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా రెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ నానక్ సింగ్, వీడీసీ చైర్మెన్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ కృష్ణవేణి, బోథ్ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఖురాన్ పారాయణ ముగింపు కార్యక్రమం

నవతెలంగాణఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్‌లోని ప్రఖ్యాత విద్యా సంస్థ అయిన క్రీసెంట్ కళాశాల, ఎంఎస్ నెట్ అకాడమీ చైర్మన్ ముహమ్మద్ బిలాల్ పర్యవేక్షణలో మూడు సంవత్సరాలుగా మహిళలకు ఖురాన్ శ్రవణం, ఖురాన్ వ్యాఖ్యానం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని హజ్రత్ మౌలానా ముహమ్మద్ అక్బరుద్దీన్ హుసామి నక్షబందీ మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలోని ఉర్దూఘర్ షాదిఖానలో ఖురాన్ పారాయణం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇందులో మౌలానా ముహమ్మద్ అక్బర్ హుస్సామి ప్రత్యేక దువా (ప్రార్థన) కూడా ఉంటుందిని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నుండి ప్రయోజనం పొందేలా మహిళలు హాజరు కావాలని ముహమ్మద్ బిలాల్ ప్రకటనలో పేర్కొన్నారు.

వర్గీకరణ అమలయ్యేంత వరకూ పోరాటం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న దీక్షలు శనివారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారన్నారు. మాదిగల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఇచ్చే ప్రతి ఉద్యోగాలలో రిజర్వేషన్ల ప్రకారంగా వాటను సమానంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బారుకుంట సుభాష్, జిల్లా కార్యదర్శిలు తరుడి శ్రీను, దర్శనాల పోచన్న, జిల్లా నాయకులు, దాసరి అశోక్, భూమన్న, గంగన్న, ముక్కెర ప్రభాకర్, యాకర్పల్లి పోచన్న, రేంజర్ల రవి, మంగళరపు అశోక్, పుల్లూరి రవి, సిరికొండ ప్రమోద్, దయాకర్, నేరెళ్ల రవి నాయకులు పాల్గొన్నారు.



ప్రయివేటుకు ధీటుగా విద్యాబోధన

- కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



ఏఐ ద్వారా పాఠాలు వింటున్న కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రయివేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనలు అందించేల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధా(ఏఐ) ద్వారా ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితం సబ్జెక్టుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మల్ జిల్లాలో 16 ప్రభుత్వ పాఠశాలలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఏఐ ఆధారిత విద్యా యాప్‌లు, ప్లాట్‌ఫామ్‌లు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, మెరుగుపరిచేందుకు ప్రత్యేక పాఠాలను సూచిస్తాయని తెలిపారు. ఏఐ ఆధారిత యాప్‌లు కథలు, వీడియోలు, ఆటల ద్వారా పిల్లలలో చదవడం, లెక్కించడం మీద ఆసక్తిని పెంచుతాయని, కృత్రిమ మేధా వినియోగించుకుని, ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యలో నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య, విద్యా, ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీఓ గజేందర్, విద్యాశాఖ అధికారులు సలోని, ప్రవీణ్, లింబాద్రి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

నవతెలంగాణ-ఉట్నూర్

పదవ తరగతి పరీక్షలలో గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలల విద్యార్థులు 100 శాతం ఉతీర్ణులయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లోని పీఎమార్సీ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులతో ఆమె సమీక్షించారు. విద్యార్థులు పరీక్ష సాఫీగా రాసేలా చూడాలన్నారు. రాబోయే 20 రోజులలో సబ్జెక్టు ఉపాధ్యాయులకు సెలవు ఇవ్వరాదని చెప్పారు. సూపర్ విజన్ డ్యూటీ క్రమం తప్పకుండా నిర్వహించాలని, పర్యవేక్షణకు అధికారులు వచ్చే సమయంలో హాజరు లేని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులను ఎస్ఏ 1, ఎస్ఏ 2, గ్రాండ్ టెస్ట్, ప్రీ ఫైనల్ పరీక్షల ఆధారంగా ఫలితాలను సమీక్షించారు. డీ, ఈ గ్రేడ్లలో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఇద్దరు సబ్జెక్టు టీచర్లు సూపర్ విజన్ డ్యూటీ వీధుల్లో ఉండాలన్నారు. కార్యక్రమంలో డీడీలు రమాదేవి, అంబాజీ, ఆర్‌సీఓ అగస్టీన్, నాలుగు జిల్లాల ఏటీడీఓలు, ఏసీఎంలు, జీసీడీలు, హెచ్ఎం, క్రీడాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినియోగదారుల దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ : కేక్‌కట్ చేస్తున్న వినియోగదారుల హక్కుల వేదిక నాయకులు

పట్టణంలోని వినియోగదారుల హక్కుల కార్యాలయంలో ప్రపంచ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ, రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ తినిపిస్తూ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హక్కుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలుసుకోవాలని, వినియోగదారులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఇర్ఫాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు టి హేమావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణ్, యూసుఫ్ పరీక్, వైస్ ప్రెసిడెంట్లు జి.శివ, మహరాజ్, శ్రీకర్, మల్లేష్, వెంకటేష్, చంద్ ఉన్నారు.

కళాశాలలో హక్కుల దినోత్సవం

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. దీనికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం అధ్యక్షత వహించి వినియోదారుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ గణపతి రఘు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వస్తువులను కొనుగోలు చేసినప్పుడు, సేవలను వినియోగించుకున్నప్పుడు రసీదులను తీసుకోవాలని సూచించారు. కన్జ్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ చంద్రకాంత్ వినియోగదారుల చట్టాలపై స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన మార్పు అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ క్విజ్ పోటీలు నిర్వహించగా విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, కార్తీక్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉట్నూర్ : మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్

ఉట్నూర్ : వినియోగదారులు హక్కులపై అవగాహనా కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ సాధికారత హక్కులపై అవగాహన కల్పించడమే వినియోగదారుల హక్కుల దినోత్సవ ముఖ్య ఉదేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఓ 3ను కేంద్రం పునరుద్ధరించాలి : టీఏజీఎస్



జాతీయ సమావేశంలో మాట్లాడుతున్న టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి సచిన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రెండు తెలుగు రాష్ట్రాల్లో జీఓ 3ను పునరుద్దరించే అధికారం, అవకాశం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉన్నది కానీ ఆదివాసుల పట్ల బీజేపీ ప్రభుత్వానికి నిర్లక్ష్యం మూలంగా అనేక నోటిఫికేషన్ వేలాది ఉద్యోగాలను కోల్పోయారని టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ అన్నారు. శని, ఆదివారం ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఏఏఆర్ఎం) జాతీయ సమావేశాలు బెంగుళూరులో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ నుండి ప్రతినిధిగా హాజరై సచిన్ మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో కేంద్రం పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ యువత తమ కీలకమైనా హక్కులను కోల్పోయినట్లు అయిందన్నారు. తక్షణమే ఆర్డినేన్స్ ద్వారా గాని పార్లమెంట్‌లో సింపుల్ మెజారిటీ ద్వారా గాని వెంటనే ఆదివాసీ యువత భవిష్యత్తు కోసం తగిన నిర్ణయం చేయాలనీ డిమాండ్ చేశారు. యువత ఇలాంటి వాటిని ప్రశ్నిస్తారనే ఉద్దేశ్యంతో ఆదివాసుల్లో మతాల పేరుతో బావోద్వేగాలు రెచ్చ గొట్టి ఏజెన్సీ ప్రాంతంలో హింసయుత కార్యక్రమాలకు పాల్పడుతూ వాడుకుంటుంన్నారని అన్నారు. కేంద్రం అడవుల్లో ఉన్న సహజ వనరులు కొల్లాగొట్టానికి కార్పొరేట్ కంపెనిలకు అప్ప జెప్పేందుకు కుట్రలు చేస్తుందన్నారు. అన్ని సంఘాలు ఏకమై పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయాని తెలిపారు. బీజేపీ ఆదివాసీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

రైతుల సంక్షేమానికి వ్యవసాయ మార్కెట్ ఖానాపూర్ కమిటీ పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానాన్ని కల్పిస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కడెం

పిల్లలు పుట్టలేదని భార్య చనిపోవడంతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణ సాగర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని మొర్రిగూడెంకు చెందిన ఆకుల సత్తన్న (42)కు 20 ఏండ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుంచి పిల్లలు పుట్టలేదు. భార్య రెండేళ్ల క్రితం చనిపోయింది. దీంతో తనకు ఎవరు లేరని మనస్థాపం చెంది శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మోడల్ ఇందిరమ్మ ఇంటికి క్యూరింగ్ కరువు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లకు క్యూరింగ్ కరువైంది. ఎంపీడీఓ.కార్యాలయం ఆవరణలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు గుత్తేదారు హడావిడిగా నిర్మించాడు. కొన్ని రోజులు క్యురింగ్ చేసిన ఇటీవల ప్రస్తుతం ఆ పని చేయడం లేదు. ఇంజనీరింగ్ అధికారుల నిబంధనల ప్రకారం ఏదేని సిమెంట్ పని చేసినప్పుడు కనీసం 21 రోజులు దానికి క్యురింగ్ చేయాలి. అప్పుడే అది కలకాలం నాణ్యతగా ఉండే అవకాశముంది. ఈ మోడల్ ఇందిరమ్మ ఇంటికి మాత్రం క్యురింగ్ విషయంలో సంబందిత అధికారులు పట్టించుకో వడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దీని నాణ్యతపై దృష్టి సారించాలని ప్రజలు పేర్కొంటున్నారు.

పరామర్శించి.. ఆర్థిక సాయం అందించి



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుడు తోట సత్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం అక్కడి నుండి ఇటీవల మృతి చెందిన బిక్కునూరి రమేష్, అముద కిషోర్ కుటుంబాలను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అముద కిషోర్ కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

ఆర్ట్స్ కామర్స్ అడ్మిషన్స్ క్యాంపెనింగ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం ఆదేశానుసారం శనివారం కళాశాల అధ్యాపక సిబ్బంది అడ్మిషన్స్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల, ఎస్.ఆర్, జూనియర్ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాల వద్దకు వెళ్లి కళాశాల వసతులకు సంబంధించిన కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధనను జరుగుతుందని, విద్యతో పాటు ఆటపాటలు రాణించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. ఖర్చు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించవచ్చని తెలుపుతూ కరపత్రాలు విద్యార్థులకు అందజేసి కళాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరేశ్, సద్, కుణాల్, గజానన్, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

పద్యకవి వెంకట్‌కు డాక్టర్ ఆఫ్ తెలుగు లిటరేషర్ అవార్డు 2025



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో గల సారెగ స్టూడియోలో శనివారం ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ సంస్థ, ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీసంగీత,విభావరి, కవిసమ్మేళనం, అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఇందులో నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, ఉపన్యాసకులు, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి.వెంకట్‌కు డాక్టర్ ఆఫ్ తెలుగు లిటరేషర్ అవార్డు 2025ను ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ చైర్మన్ డా.ఆలూరి విల్సన్ అందించారు. వెంకట్ 31సంవత్సరాలుగా జిల్లాలో సంస్కృతంతో పాటు తెలుగుభాషపై సాహిత్య సేవలను అందిస్తున్నారు. ఆయనకు అవార్డు రావడంతో పలువురు అభినందనలు తెలిపారు.

నాణ్యమైన బొగ్గును అందించాలి

నవతెలంగాణ-రెబ్బెన



వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై అన్ని విభాగాల అధికారులతో జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. బొగ్గు నాణ్యతపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలని, నాణ్యత విషయంలో సంస్థ తీసుకుంటున్న జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించాలన్నారు. ఉపరితల గని నుండి సీహెచ్‌పీ వరకు బొగ్గు రవాణ విషయం లో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం కె.రాజమల్లు, పీఓ ఎం.నరేందర్, ఏరియాసెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, క్వాలిటీ ఇన్‌చార్జి గుమాస రవి పాల్గొన్నారు.

చేతిపంపుకు మరమ్మతులు చేయరా..?

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని వీరవెల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 20 రోజుల నుండి చేతిపంపు చెడిపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నమని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవికాలం ప్రారంభం కావడంతో మరో వైపు మిషన్ భగీరథ నీరు అవసరమున్న సమయానికి సరఫరా కాకపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. గ్రామపంచాయితీ కార్యదర్శికి 20రోజుల నుంచి ఎన్ని సార్ల విన్నవించిన మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి చేతిపంపుకు మరమ్మత్తులు చేసి ఎస్సీ కాలనీ వాసుల సమస్య పరిష్కరానికి కృషి చేయాలని కోరుతున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ సబ్సిడీ వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సబ్సిడీని వినియోగించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు సహాయం చేయడానికి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుదారునికి ఫోన్ చేసి విషయం తెలియజేయాలన్నారు. ఈనెల 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ పూర్తి చేసుకుంటే 25శాతం సబ్సిడీ వర్తిస్తుందన్నారు. జిల్లాలో గతంలో దరఖాస్తు చేసుకున్న 2300 మంది దరఖాస్తు దారులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేయడానికి కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకొని భూములను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాల్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ బౌద్ధ సమ్మేళనానికి అశోక్

నవతెలంగాణ-వాంకిడి



ఈ నెల 16 నుండి 22 వరకు భూటాన్ దేశంలో నిర్వహించే అంతర్జాతీయ బౌద్ధ సమ్మేళనానికి మండల కేంద్రానికి చెందిన భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్ ఎంపికయ్యారు. భారతదేశం నుండి హాజరవుతున్న 35 మంది డెలిగెట్స్‌లతో పాటు ఆసిఫాబాద్ జిల్లా తరపున హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సమ్మేళనంలో వారం రోజుల పాటు భగవాన్ బుద్ధుడు, బౌద్ధ మత సిద్ధాంతాలపై శిక్షణ ఉంటుందని, అనంతరం బౌద్ధ గురువులతో కలిసి బౌద్ధ అరామాల సందర్శన ఉంటుందని వివరించారు. ప్రపంచంలో అత్యంత ఆనందకరమైన దేశంగా వరల్డ్ మ్యాప్ ఆఫ్ హ్యాపీనెస్ 2000గా గుర్తించబడిన సందర్భంగా చివరి రోజు ఆ దేశ రాజుకు ఇంటర్ నేషనల్ బుద్ధిష్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఉండే అభినందన సభలో పాల్గొనన్నుట్టు పేర్కొన్నారు.

ఎంజేపీ బ్యాక్ లాగ్ సీట్లకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పరిధిలో గల మహాత్మ జ్యోతిబాపూలే(ఎంజేపీ) బాలుర, బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ బి.శ్వేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 15 నుండి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు, దరఖాస్తు చేసుకునే విద్యార్థులు సమాచారం కోసం ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

18న వార సంతకు వేలంపాట

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 18న రాజంపేట గ్రామపంచాయతీ ఆవరణలో దిన సంత, వార సంత, మేకల సంత వేలంపాట నిర్వహించడం జరుగుతుందని రాజంపేట పంచాయతీ సెక్రెటరీ కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో గిరిజనులు మాత్రమే పాల్గొనే అవకాశం ఉందని, పాల్గొనదలచిన వారు రూ.50 వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. ఉదయం 10:30కు వేలంపాట ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇతర వివరాల కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా మాతా రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో గోలేటి టౌన్ షిప్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉద్యోగులు, గ్రామస్తులను పరీక్షించి దీర్ఘకాలిక వ్యాదులు కీళ్ళ , మోకాళ్ళ నొప్పులు, బీపీ, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, అస్తమా, స్త్రీల వ్యాధులు మొదలగు వాటికి మందులు అందజేస్తారని తెలిపారు. ఉద్యోగులు, గ్రామస్తులు వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-రెబ్బెన

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య బ్యాంక్ ఉద్యోగుల పట్ల వ్యవహరించినందుకు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు నిర్ణయిందని, వీరి సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్తి మద్దతు ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను జాతీయం చేసి ప్రజలకు అందుబాటులో బ్యాంకులను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి వారికి రుణాలు, పొదుపు చేసుకునే సౌకర్యం కల్పిస్తే నేటి ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకులను ఒక్కొక్కటిగా ప్రయివేటీకరిస్తూ, లాభాలు వచ్చే బ్యాంకులను నష్టాలతో ఉన్న బ్యాంకులలో విలీనం చేసి బ్యాంకింగ్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని ఆరోపించారు. బ్యాంక్ ఉద్యోగులు అన్ని క్యాడర్లలలో పనిభారం తగ్గేందుకు నియామకాలు చేపట్టాలని, వారంలో 5 రోజులు పని చర్చించేందుకు యున్కెటెడ్ ఫోరం బ్యాంక్ యూనియన్స్ సభ్యులు ఐబీఏను కలిసిన ఫలితం లేకపోవటంతో ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూల వైఖరి తీసుకోలేదన్నారు. దీని కారణంగా దేశవ్యాపితంగా ఈ నెల 24, 25 తేదీల్లో జరుగుతున్న బ్యాంక్‌ల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలుపుతుందన్నారు.

17,18న కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా

నవతెలంగాణ-ఆసిఫాబాద్



డీబ్ల్యుఓకు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు

సమస్యల సాధన కోసం ఈనెల 17, 18 తేదిల్లో రెండు రోజుల పాటు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నమని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఆర్ త్రివేణి తెలిపారు. శనివారం డీబ్ల్యుఓ భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్‌ను నిర్వర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్‌ను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా మార్చి 17, 18 తేదీల్లో కలెక్టర్ ఆఫీస్ ముందు 48 గంటల పాటు వంట వార్పు, ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఐసీడీఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ కాలంలో సేవలు అందించి అనేక మన్ననలు పొందాయని తెలిపారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసే అంశాన్ని పరిశీలించి పరిష్కారించాల్సిన ప్రభుత్వాలు బాధ్యతను నిర్వహించడం లేదన్నారు. పైగా పేద ప్రజలతో పాటు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లకు నష్టం కల్గించే ఐసీడీఎస్‌ను ప్రయివేటికరణ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హమీల ప్రకారం రూ.18,000ల వేతనం పెంచాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, మినీ నుండి మెయిన్ అయిన 4 వేల మంది అంగన్‌వాడీ టీచర్లకు 10 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. హెల్పర్లను నియమించాని కోరారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష, పెన్షన్, వీఆర్‌ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీఓను వెంటనే జారీ చేయాలన్నారు. రిటైర్‌మెంట్ అయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లకు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలని, అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయడంతో పాటు పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు సువర్ణ, వనిత, మాచర్ల వినోద, అంజలి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఏఐ బోధనను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థికి పరీక్ష ప్యాడ్‌ను అందిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

• కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-రెబ్బెన

కృత్రిమ మేధా(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ద్వారా అందిస్తున్న సాంకేతిక బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని మండలం తక్కల్లపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా 10వ తరగతి విద్యార్థులకు బోధన అందించే కంప్యూటర్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో తొలివిడతగా చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 4 పాఠశాలలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌లను రాష్ట్ర ప్రభుత్వం, ఏక్ స్టెప్ ఫౌండేషన్‌ల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో మరికొన్ని పాఠశాలలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భాష, గణిత సామర్థ్యాల సాధన (ఎస్ఎల్ఎన్) పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. కృత్రిమ మేధస్సును విద్యారంగంలో అమలు చేయడం విప్లవాత్మకమైన ఆలోచన అని తెలిపారు. ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విద్యార్థుల స్థాయిలకు అనుగుణంగా సాధనతో పాటు విద్యా బోధన చేస్తుందని, ఒక్కొక్క కంప్యూటర్ ఒక్కొక్క ఉపాధ్యాయుడని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో భాష, గణితంలో అభ్యాసన సామర్థ్యాలతో పాటు కృత్రిమ మేధా సాయంతో ప్రాథమిక పాఠశాలలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులలో మెరుగైన సామర్థ్యాలను సాధించడం జరుగుతుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలలకు పంపించాలని, కృత్రిమ మేధా బోధన ద్వారా విద్యార్థులలో అభ్యాసన స్థాయిలు మెరుగుపడతాయన్నారు. 10వ తరగతి విద్యార్థులు కేవలం ఉత్తీర్ణతే కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సామర్థ్యంపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకోవాలని సూచించారు. తక్కల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్పులు తీసుకువచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీఓ శంకరమ్మ, విద్యాశాఖ సమన్వయకర్త ఉప్పులేటి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం మహేశ్వర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శంకరమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ జీఓలను సవరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీఓలను సవరించి కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశాల క్రిష్ణమాచారి అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మార్చి 1-7 వరకు క్యాంపెయిన్ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీఓలను విడుదల చేసిందన్నారు. వేతనాల నిర్ణయం అశాస్త్రీయంగా చేశారని, పాత వీడీఏను ప్రస్తుతం పొందుతున్న వేతనంలో కలిపారే తప్ప కొత్త డ్రాఫ్ట్ జీఓలలో నయా పైసా పెంచలేదు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య సుమారు కోటి 20 లక్షల మంది, వీరి వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుండి 2012 మధ్య సవరణలు చేశారన్నారు. చివరిసారి బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో కొన్ని జీఓలను సవరించిందని, 5 సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జీఓలు 12 నుండి 18 సంవత్సరాల కాలం గడిచినా సవరించలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా పారిశ్రామిక యజమానులకు లాభాలు పెంచడం కోసం మాత్రమే కార్మికుల వేతనాలు పెంచలేదని ఆరోపించారు. యజమానులకు వేల కోట్ల లాభాలు ఆర్జించే విధంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచాల్సిన తరుణంలో జీఓల సవరణ పేరుతో తగ్గించి తన వర్గ నైజాన్ని చాటుకుందన్నారు. కనీస వేతనాల సలహా మండలిలో కూడా పోరాడే సీఐటీయూకి ప్రాతినిధ్యం కల్పించకుండా తన పక్షపాత ధోరణిని చూపించిందని ఆరోపించారు. మరికొన్ని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



రీలే నిరాహార దీక్షల్లో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎస్సీ వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ ఇచ్చిన హామీ విస్మరించి ఉద్యోగ భర్తీ పరీక్షలకు సంబంధించి ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు అన్యాయం చేయడమేనని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీజాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ అన్నారు. శనివారం వర్గీకరణకు చట్టబద్ధత కల్పించలనే డిమాండ్‌తో అంబేద్కర్ చౌక్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగం నియామకాలు చేపట్టాలని, మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కానీ వీటిని పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగ నియమకాల ఫలితాలు విడుదల చేశారన్నారు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఎస్సీలు వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించే వరకు ఉద్యమిస్తామన్నారు. దీక్షలో రేగుంట మహేష్, గుడిసెల పవన్, తిరుమల రాకేష్, గుడిసెల హరీష్, ఉప్పరి కిరణ్, మోతే ఇంద్ర వర్మ, ఎదురవు రాకేష్, లింగంపల్లి సాయి, ఉప్పరి శ్రావణ్, ఎగురపు పవన్, నిదురపు వంశీ, ఇప్పసంతం కూర్చున్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-కెరమెరి

మండల మహిళా ప్రాంగణ పాఠశాల నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం మండల మహిళ ప్రాంగణ పాఠశాలలో జరుగుతున్న పెయింటింగ్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి నాణ్యత, పురోగతి, సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నిర్ణీత సమయంలో చేయాలని, నాణ్యతలో రాజీ పడకూడదని తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించడానికి పెయింటింగ్ పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించి నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలలో 3,4,5వ తరగతులు చదివే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎస్-ఏఐ(ఏఎక్స్ఎల్) కార్యక్రమాన్ని గోయగాం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. తెలుగు, గణితంలో చతుర్విధ ప్రక్రియలలో వెనుకబడి ఉన్న (సీ గ్రేడ్) 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని రెండు గ్రూప్‌లుగా విభజించాలన్నారు. వారంలో 4 రోజులు రోజు ఒక్కో విషయాన్ని 20 నిమిషాల పాటు కృత్రిమ మేధా ద్వారా కంప్యూటర్‌లో బోధించాలన్నారు. కంప్యూటర్ విద్యపై విద్యార్థుల అవగాహన చేసుకునే విషయాన్ని పరీక్షించాలన్నారు. మూల్యాంకనం ద్వారా విద్యార్థుల పురోగతి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, రానున్న రోజుల్లో ప్రతి పాఠశాలకు ఈ కృత్రిమ మేధాతో భోధించేలా ప్రభుత్వం సమాలోచనలు చేస్తుందన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఆడె ప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పాఠశాల ఏఏపీసీ ఛైర్మెన్ రాధ, ఉపాధ్యాయులు భరత్ రావు, భరత్ పాల్గొన్నారు.

నేషనల్ జ్యూరిస్ట్ కాన్ఫరెన్స్‌లో జిల్లా న్యాయమూర్తి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్ పట్టణంలోని గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ జ్యూరిస్ట్ కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయవాదులు హాజరయ్యారు. సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఎస్‌వీ బట్టి, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అమర్‌నాథ్ గౌడ్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూరేపల్లి నందా, జస్టిస్ లక్ష్మీ నారాయణ, జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య బ్రహ్మకుమారీస్ మౌంట్ అబూ జయంతిలు ముఖ్య అతిథులుగా హాజరై న్యాయపరమైన వివిధ అంశాలపై న్యాయవాదులు వ్యవహరించాల్సిన తీరును వివరించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ ఫణీంద్ర భార్గవ్, జిల్లా సీనియర్ న్యాయవాది బోనగిరి సతీష్ బాబులను సన్మానించి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి న్యాయవాదులు గణపతి, నరహరి, మౌల్కర్ శ్రీనివాస్, గంట కళ్యాణ్, చరణ్ తేజ, ఇగురపు సంజీవ్ పాల్గొన్నారు.

టీకాలపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-వాంకిడి



వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎ ా లి గ్రామపంచాయతీలోని సోయంగాడలో శనివారం డాక్టర్ ఉప్రే వినయ్ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ పరిశీలించి గ్రామంలోని పిల్లలు, గర్భిణులకు టీకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ప్రతి నెల ఆస్పత్రికెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవానికి వారం రోజుల ముందుగానే ఆస్పత్రిలో చేరాలన్నారు. వేసవికాలం ప్రారంభమైనందున ఎండలు ముదురుతున్నాయని, వడదెబ్బ తగలకుండా ఉదయం 10 గంటలలోపే పనులు ముగించుకొని ఇండ్లకు చేరుకోవాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత బయటకు వెళ్లాలని, అత్యవసరమైతే తలకు రుమాలు లేదా టోపీ ధరించి బయటకు వెళ్లాలన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, ఏఎన్ఎం పుష్పా, ఆశావర్కర్ సారిక పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వెనుకబడిన తరగతుల యువతీ, యువకులకు డ్రైవింగ్ కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ-హైదరాబాద్ ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ-హకీంపేట, హైదరాబాద్ నుండి హెచ్ఎంవీ, ఎల్ఎంవీ డ్రైవింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, 38 రోజుల శిక్షణ పూర్తి అయిన తరువాత సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మనెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందని, హకీంపేటలోని టీఏ అండ్ జెడ్ఎస్‌టీసీ(టీజీఆర్టీసీ) ద్వారా అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎల్ఎంవీకు 18-45 సం., హెచ్ఎంవీకు 20-45 వయస్సు ఉండి, 8వ తరగతి ఉతీర్ణులై ఉండి, ఆధార్‌కార్డు, కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలు (గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1లక్ష50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలలోపు ఉండాలి), 3 పాస్ పోర్ట్ ఫొటోలు, లర్నింగ్ లైసెన్స్‌తో జిల్లాలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఈ నెల 15 నుండి 31వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ పని వేళలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల యువతి, యువకులు, ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
4
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

అడుగంటిన ఆశలు.. ఫలించని ప్రయత్నం



నవతెలంగాణ-జైపూర్

సాగు నీటి సమస్యని అదిగమించడాకి రూ. లక్షలు ఖర్చు చేసి బోరు బావి తవ్వించిన రైతుకు నీరాశ ఎదురైంది. ఫలితంగా సాగు నీటి సమస్య యదాథదంగా మిగిలిపోయింది. పొద్దంతా పోసినా మడి తడుపని బోరు బావితో పంటలు సాగు శక్తికి మించిన భారంగా తయారైందని మద్దులపల్లి గ్రామానికి చెందిన మారిసెట్టి మల్లయ్య ఆవేధన వ్యక్తం చేస్తున్నాడు. పంటలు సాగు చేయడం కోసం రైతులకు ఎదురయ్యే ఇబ్బందులు మారిసెట్టి మల్లయ్యతో పాటు మరెందరో రైతులు లక్షలు ఖర్చు చేసి బోరు బావులు తవ్వించి పాతల గంగను పైకి తేలేకపోతున్నారని చెప్పవచ్చు. లక్షలు ఖర్చు చేసి నిర్మించుకున్న బోరు బావి ఆధారంగా ఒక ఎకరం పొలం తడుపుకోలేని పరిస్థితుల్లో అన్నదాతను ఆదుకునేదెవరు.

ప్రతి ఒక్కరూ సేవాభావం కల్గి ఉండాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని, మనకున్న దాంట్లో ఎంతోకొంత ప్రజాసేవకు కేటాయించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ భూపెల్లి మల్లన్న పేర్కొన్నారు. శనివారం లక్షెట్టిపేట పట్టణం ఎస్సీ బాలికల వసతి గృహంలో మంచినీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే స్థాయికి ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు. సేవ చేయడం ద్వారానే జీవితానికి సార్థకత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ, హెచ్ డబ్ల్యూఓ చందన, వరుణ్, జనార్దన్, కల్పలత, శ్యామల, పావని, ప్రసన్న రాణి పాల్గొన్నారు.

బీసీ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి చేర్చాలి



నవతెలంగాణ-జైపూర్

జనాభా ప్రాతిపదికన బలహీన వర్గాల వారు రిజర్వేషన్ పొందడం కోసం కొనసాగుతున్న ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి చేర్చాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్డెపల్లి మనోహర్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిశారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ నాయకులతో చర్చించిన ఆయన బీసీ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలుస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా పరిధిలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరాన్ని చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలిపారు. బీసీ జేఏసీ రాష్ట్ర నాయకుడు పట్టా జానయ్య యాదవ్‌ను కూడా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో జరిపిన చర్చలో పాల్గొనడంతో పాటు మంచిర్యాల జేసీ విషయంలో పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మంచిర్యాల బీసీ జేఏసీ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీసీ జేఏసీ నాయకుడు శివ్వారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆవిడపు గణేష్, వేముల మల్లేష్, భీమారం గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ గుడిమల్ల వెంకటేశ్వర్లు, పిట్టల రవీందర్, ఎండీ లతీఫ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) సర్వే

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని దర్మారం గ్రామంలో పాతగూడెం, స్కూలు వాడు వద్ద తీవ్రమైన మంచినీటి సమస్యలలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొండగుర్ల లింగన్న అన్నారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు,లేవని గ్రామాల్లో ఎక్కువమంది ఉన్నారని వెంటనే ఆ సమస్యలను ప్రభుత్వం అధికారులు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అలాగే ఇల్లు లేక చాలామంది బాధపడుతున్నారని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. మార్చి నెల మొత్తం సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిపై పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తుందని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయాలని ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతుబంధు పోడు భూములకు పట్టాలు గ్రామీణ ప్రాంతంలో వేసవి వస్తున్నా సందర్భంగా తీవ్రమైన మంచినీటి కొరత వీటన్నిటిని పరిష్కారం వెంటనే ప్రభుత్వం చేపట్టాలని ఈ సందర్భంగా లింగన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అంబటి లక్ష్మణ్, రైతు సంఘం మండలం కార్యదర్శి దుర్గం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మందమర్రి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) మంచిర్యాల జిల్లా మహా సభలను పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గన్నవరపు రమేష్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎండీ అక్బర్ అలీ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల దాసు. జిల్లా ప్రధాన కార్యదర్శి, జి రాజు రాష్ట్ర కార్యదర్శి హాజరు అవుతారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు, అడ్డ కూలీలు, మేస్త్రీలు, ప్లంబర్, ఎలక్ట్రీషన్స్, టైల్స్ అండ్ మార్బుల్స్, సెంట్రింగ్, వడ్రంగి, వెల్డింగు, ఇటుక బట్టీ, బండ కొట్టు కార్మికులు, పునాది, ఒడ్డెర, కాంట్రాక్టు డ్రైవర్స్, ఇసుక కూలీలు, పెయింటింగ్, డెకరేషన్ కార్మికులు సిమెంటు ఐరన్ డిపోలో పనిచేసే హమాలి కార్మికులు వివిధ రంగాల్లో బిల్డింగ్ రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి పోశం, జిల్లా నిర్మాణ బాధ్యులు దాక మల్లేష్, సలేంద్ర సత్యనారాయణ ఎస్‌సీడబ్ల్యూయూ బ్రాంచ్ కార్యదర్శి మందమర్రి, భీమనాదుని సుదర్శన్, దుర్గం సుధాకర్, సంపత్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే పోలీసుల ధ్యేయం

- మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్
- బెజ్జాల గ్రామంలో పోలీసులు మీకోసం



నిత్యవసర సరుకులు అందజేస్తున్న డీసీపీ

నవతెలంగాణ-తాండూర్

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారని అందులో భాగంగానే 'పోలీసులు- మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. రాబిన్ హుడ్ ఎన్జీఓ, స్నో మ్యాన్ వారి సహకారంతో తాండూర్ పోలీసుల ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల ప్రజలకు 365 మందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు కేవలం సరుకుల పంపిణీ కోసమే కాదని గిరిజనులను చైతన్యవంతం చేసేందుకు వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు తోడ్పడుతాయ అన్నారు. గిరిజన యువకులు గంజాయి, మత్తు వంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా వారి బంగారు భవిష్యత్తు కోసం కష్టపడాలన్నారు. ఉన్నత విద్యా అవకాశాలను కల్పించేందుకు పోలీసులు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. త్వరలోనే కలెక్టర్ సహకారంతో గిరిజన యువతకు వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామని ఈ అవకాశాన్ని గిరి పుత్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ఇదే గ్రామంలో ఇప్పటికి మూడుసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గిరిజన పిల్లలు చదువుపై దృష్టి సారించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. గిరిజనులు కూడా ఒకే రకమైన మూస పద్ధతి వ్యవసాయాన్ని విడనాడలని పంటల మార్పిడితో వ్యవసాయంలో రాణించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఎలాంటి సహాయసహకారాలు అందించవద్దన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక గిరిజన యువకులకు బెల్లంపల్లి ఏరియా పరిధిలోని సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో అవకాశం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలనుకోరారు. ఇప్పటికే గిరిజన గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని త్వరలోనే బెల్లంపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నర్సాపూర్ నుండి బెజ్జాలకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. గిరిజనులకు స్ఫూర్తిని కలిగించేలా కార్యక్రమాన్ని చేపట్టిన తాండూరు సీఐ కుమారస్వామి, మాదారం ఎస్ఐ సౌజన్యలను డీసీపీ అభినందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సభ్యులను, ఉన్నత అధికారులను స్థానిక పెద్దలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ కన్నెపల్లి భీమిని ఎస్ఐలు కిరణ్ కుమార్, విజయ్, గంగారాం పాల్గొన్నారు.

31 లోగా లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవాలి



నవతెలంగాణ-జైపూర్

ఎల్ఆర్ఎస్-2020 పథకం ద్వార ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ పొందాలంటే ఈ నెల 31 లోపు లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవాలని స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ శ్రీపతి బాపూరావుఓ కలిసి పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు సుమన్, సత్యనారాయణ, ఉదయ్ కుమార్, సురేష్, రమాదేవి, శ్రావణి, పావణి పాల్గొన్నారు.

ఏఐ విద్యాబోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-జైపూర్

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) ద్వారా అందిస్తున్న విద్యాబోధనను ఎఫ్ఎల్ఎన్‌లో వెనుకబడిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏక్ స్టెప్ ఫౌండేషన్‌ల సహకారంతో జిల్లాలో తొలి విడతగా 7 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి వెనుకబడిన విద్యార్థులకు ల్యాబ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వచ్చే వారంలో మరికొన్ని పాఠశాలల్లో ల్యాబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏఐ ల్యాబ్ ద్వారా చదువులో వెనుకబడిన విద్యార్థులు తమంత తాముగా నేర్చుకునే అవకాశం కలుగుతుందని, స్వీయ ప్రేరణ ద్వారా అభ్యాసన అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతిలోనే కృత్రిమ మేధా ద్వారా బోధన, అభ్యాసన చేయడం గొప్ప విషయమన్నారు. కృత్రిమ మేధా విద్యారంగంలోఅమలు చేయడ విప్లవాత్మకమైన ఆలోచన, ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించుకునేలా బోధన చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యార్థుల స్థాయిలకు అనుగుణంగా సాధనతో పాటు విద్యా బోధన చేస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లితండ్రులు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలలకు పంపించాలని, విద్యార్థుల పఠనా సామర్థ్యాలపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెల్సుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల వంట శాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనం వడ్డించాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు, చౌదరి, సత్యనారాయణమూర్తి, మండల విద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం

- ఇందారం-1గని సందర్శించిన హెచ్ఎంఎస్ నాయకులు



గని ఆవరణలో మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ నాయకులు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ విఫలమైందని హెచ్ఎంఎస్ నాయకులు విమర్శించారు. శనివారం ఇందారం-1ఏ గని సందర్శించిన నాయకులు కార్మికుల సమస్యల విషయమై మాట్లాడుతూ కార్మికులపై అధికారులు పని ఒత్తిడి పెంచుతున్నారని ఆరోపించారు. పని స్థలాల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ఫలితంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. మస్టర్ అయిన వెంటనే కార్మికులను పని స్థలాలకు పశువులను తరిమినట్లు తరుముతున్నారని ఆరోపించారు. ఉదయం షిఫ్టులో ఎనిమిదిన్నర గంటలకు మ్యాన్ రైడింగ్ నిలిపివేస్తుండగా ఆ తదుపరి వచ్చిన కార్మికులు కాలినడకన పని ప్రదేశాలు వెల్లాల్సిన పరిస్థితి ఎదురవుతోందని ఆవేధన వ్యక్తం చేశారు. కాగా అధికారులు పదకొండున్నర గంటలకు ఒకరి తర్వాత మరోకరు గనిలోకి దిగి గంట వ్యవధితో ప్రత్యేకమైన భోగీ ఏర్పాటు చేసుకుని ఉపరితలానికి చేరుకుంటున్నారని అన్నారు. కార్మికులు భూగర్భ గనిలోకి వెల్లడం కోసం ఏర్పాటు చేసిన మ్యాన్ రైడింగ్ ఉదయం ఎనిమిదిన్నర గంటలకు బంద్ చేసి మధ్యాహ్నం రెండు గంటలకు ఆన్ చేయడం ద్వారా ఉదయం షిఫ్టులో పాల్గొన్న కార్మికులు ఉపరి తలానికి చేరుకోవడానికి చాల సమయం పడుతోందని అన్నారు. జరిగిన ప్రమాదంలో అంగల రాజయ్య విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సుమారు ఐదు ఫీట్ల బండ ఆయనపై పడి ఆయన కాలు మూడు చోట్ల విరిగిపోయిందని తెలిపారు. అధికారులు మాత్రం స్లిప్ అండ్ ఫిల్ అంటూ ప్రమాద తీవ్రతను కప్పిపుచ్చి సాధారనమైనదిగా చిత్రీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, ఏరియా వైస్ ప్రసిడెంట్ అనిల్ రెడ్డి, నాయకులు దుర్గం వెంకటేశ్వర్లు, మీసా కొమురయ్య, దుర్గం లక్ష్మన్, పులి రాజేందర్, ఎర్రంశెట్టి సాయి, లక్ష్మన్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-లక్షెట్టిపేట

జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంజేపీ, టీబీసీడబ్ల్యూ ఆర్‌సీసీ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, తాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేశారని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో హెల్త్ పెన్షన్ అమలు చేయాలి

నవతెలంగాణ-మందమర్రి

హెల్త్ పెన్షన్ అమలు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో హెల్త్ పెన్షన్ అమలు చేయాలని దీర్ఘకాలిక వ్యాధులైన పక్షవాతం, కండరాల దుర్బలత, ప్రమాదాల కారణంతో మంచానికి పరిమితమైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెలా రూ.15వేలు అందిస్తోందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన తలసేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా, డబుల్ ఎలిఫెంటియాసిస్ గ్రేడ్-4, మూత్రపిండాల వ్యాధి, కుష్టు వ్యాధి, తీవ్రమైన బోధకాలు, పోలియో, కిడ్నీ, లివర్, గుండె మార్పిడి వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సదరం సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా ప్రతినెల రూ.10వేల పెన్షన్‌తో పాటు ఉచిత వైద్యాన్ని అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అర్హులైన రోగులకు ఆరోగ్య పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అర్హులైన పేదల కోసమే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు



నవతెలంగాణ-మంచిర్యాల

సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. శనివారం వేంపల్లి పద్మావతి గార్డెన్స్‌లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 132 మంది లబ్ధిదారులకు రూ 41.15లక్షల విలువ గల చెక్కులు అందించారు. 276 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముభరక్ పథకంలో భాగంగా రూ.2,76,32016 విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని అవంతరాలున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.

'సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందుంటుంది'



నవతెలంగాణ-జైపూర్

గ్రామీణ ప్రాంత పేదలకు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ముందుంటుదని రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారితో శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ నాయకులతో కలిసి మాట్లాడారు. నూతనంగా మండల పరిధిలో ఏర్పాటైన లయన్స్ క్లబ్ ద్వారా పేదలతో పాటు సమాజ సేవలో ముందుండాలని తెలిపారు.. వివిధ గ్రామాలకు చెందిన 34 మంది సభ్యులతో ఏర్పాటైన జైపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా చల్ల సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంతెన లక్ష్మన్, కోశాధికారిగా ముదాం రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని సూరారం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు అంతరాయం ఉంటుందని ఏఈ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం సూరారం సబ్‌స్టేషన్‌లో 3.15 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ తీసి 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడాకి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గుల్లకోట, పొతపల్లి, అంకత్‌పల్లి, సూరారం, లక్ష్మీపూర్, ఇటిక్యాల్ గ్రామాలలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

27న బార్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ కాలపరిమితి ముగియడంతో ఎన్నికల నగారా మోగింది. దానికి సంబంధించిన నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఇది వరకు మూడు పర్యాయులుగా అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంగ్రాల నగేష్ గెలుస్తూ వస్తున్నారు. మార్చి 27న ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి డాక్టర్ పి.డేవిడ్ తెలిపారు. శనివారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల నోటిఫికేషనను విడుదల చేసి వివరాలు వెల్లడించారు. మార్చి 17 నుంచి 23 వరకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. మార్చి 21న పరిశీలన, అభ్యర్థుల జాబిత ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 22న నామినేషనర్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆయనతో పాటు అసిస్టెంట్ ఎన్నికల అధికారులుగా వినోద్‌రెడ్డి, ఎండీ అబ్దుల్లా ఖాన్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

● జైపూర్ ఏపీఎం రాజకుమార్

నవతెలంగాణ-జైపూర్



మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని ఏపీఎం రాజకుమార్ సూచించారు. ఈ మేరకు మహిళా సంఘాల వీఓఏలు, వీఓ లీడర్లకు శనివారం అవగాహన కల్పించారు. లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత నేరాలు, టీనేజ్ ఆడపిల్లల రక్షణ, సైబర్ నేరాలు, చట్టాలను వివరించారు. బీఎన్ఎస్ భాంతీయ న్యాయ సంహిత్ సెక్షన్ 143, ఇంమోరల్ ట్రాఫిక్ ప్రవేయేషన్ యాక్ట్ 1956, యాక్ జువెనీలే జస్టిస్ 2015, సైబర్ ఎనబ్లెడ్ హ్యూమన్ ట్రాఫికింగ్, ఫోక్సో యాక్ట్ ఉపయోగాలను మహిళా సంఘాల సభ్యులకు తెలిపారు.

తండ్రిపై దాడికి సుపారి ఇచ్చి.. పోలీసులకు చిక్కి



నవతెలంగాణ-మంచిర్యాల

తండ్రిపై దాడి చేసేందుకు సుపారి ఇచ్చిన కొడుకుతో పాటు ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ అశోక్ వివరాలను తెలియజేశారు. మంచిర్యాల జిల్లా వేంపల్లికి చెందిన సత్యానందం కొడుకు రమేష్‌కు కుటుంబ కలహాలున్నాయి. దీంతో కొందరికి రూ.50 వేలు ఇచ్చి హోలీ రోజు తండ్రిపై దాడి చేయించాడు. దాడి అనంతరం బంగారం ఎత్తుకెళ్లారు. ఈ విషయమై బాదితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి 24 గంటలలోపు నిందితులను అరెస్టు చేసి బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ్ కిట్స్ అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



వంద రోజుల క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం అంకోలి పీహెచ్‌సిలో క్షయ వ్యాధిగ్రస్తులకు కలెక్టర్ రాజర్షి షా పోషణ్ కిట్స్ అందజేశారు. ఈ పీహెచ్‌సిలో 125 క్షయ కేసులు ఉండగా గ్లాండ్ ఫార్మా ప్రతినిధులు కెప్టెన్ రఘురామన్, గిరీష్ సుబ్బరాజు, లోక భారతి ట్రస్ట్ కుమారన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సరైన సమయంలో మందులు వాడాలని, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. ఆరు నెలల పాటు ప్రతి నెల ఈ కిట్ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.నరేందర్ రాథోడ్, అదనపు డీఎంహెచ్ఓ డా.మనోహర్, డీటీసీఓ డా.సుమలత, డా.సాధన, పిఓఎస్‌సిడి డా.శ్రీధర్, డిఎల్ఓ డా.గజానంద్, అంకోలి ఎంఓ డా.ఆశాకిరణ్, డా.సర్వరాజ్, టీబీ ఎంఓ డా. సాయిప్రియి, షిరిన్ పాల్గొన్నారు.

నారీ శక్తిలో భాగంగా విధుల్లోకి మహిళ సిబ్బంది

నవతెలంగాణ-కడెం

నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ఆదేశాలమేరకు నారిశక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళ సిబ్బంది బ్లూకోర్ట్, పెట్రో విధులు నిర్వహిస్తున్నారు. నారీశక్తి కార్యక్రమంలో భాగంగా కడెం మహిళ సిబ్బందికి పెట్రోకార్, బ్లూ కోర్ట్ విధులను కేటాయించినట్లు ఎస్సైఎమ్ కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు.

బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని శంకర్ తండా నివాసి ఐటీడీఏ ఏపీఓ జనరల్ జాదవ్ వసంత్ తండ్రి నారాయణ్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-3లో సత్తచాటిన కానిస్టేబుల్

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని శ్యామ్‌నాయక్ తాండకు చెందిన పవార్ రాహుల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే గ్రూప్-3 ఫలితల్లో సత్తచాడాడు. ఎస్టీ కోటాలో బాసర జోనల్ 3వ ర్యాంకు సాధించాడు. రాహుల్ 2013లో సివిల్ కానిస్టేబుల్, 2018లో ఫారెస్ట్ బిట్ ఆఫీసర్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలను కూడా సాధించాడు. ప్రస్తుతం గ్రూప్-3 ఉద్యోగం సాధించడంతో బంధువులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

పేదోడి పెండ్లికి వెడ్మ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని చాందూరి గ్రామపంచాయతీ పరిధిలోని రాజులగూడ గ్రామానికి చెందిన కుమ్ర రాహుల్ వివాహం ఈనెల 16న జయశ్రీ తో నిశ్చయించారు. దీంతో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే తరపున శనివారం పెండ్లికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు అక్షయ్ పాల్గొన్నారు.


ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరాలని ప్రచారం

నవతెలంగాణ-నిర్మల్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం అధ్యాపకులు ప్రచారం నిర్వహిస్తు కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్ష అనంతరం విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న వసతులు, గత విద్యార్థుల ప్రగతిని వివరిస్తూ తమ కళాశాలలో చేరాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.పవన్ కుమార్, ఎస్.రవీందర్, ఉమేష్, నరేందర్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న చేపట్టే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. శనివారం సీపీఐ కార్యాలయంలో చలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు విలాస్ మాట్లాడుతూ మార్చి 28న జరిగే భవన నిర్మాణ కార్మికుల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జిల్లా కార్మికులు, పెయింటర్స్, మేస్త్రి, పీఓపీ, ప్లంబర్, ఎలక్ట్రీషన్ రాడ్ బెండర్స్ 52 వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.కుమార్, నసీర్, ఆసిఫ్ పాల్గొన్నారు.

ఏఐ ద్వారా విద్యార్థులకు విద్యాబోధన

● మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

విద్యార్థులలో పఠనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ద్వారా విద్యా బోధన అందించనున్నట్టు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, తహసీల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఏక్ స్టెప్ ఫౌండేషన్ల సహకారంతో జిల్లాలో తొలి విడతగా 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి వెనుకబడిన విద్యార్థులకు ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తోందని, వచ్చే వారంలో మరి కొన్ని పాఠశాలలలో ల్యాబ్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



లక్షెట్టిపేట : కంపూటర్ విద్యను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఎఐ ల్యాబ్ ద్వారా చదువులో వెనుకబడిన విద్యార్థులు తమంత తామే నేర్చుకునే అవకాశం కలుగుతుందని, స్వీయ ప్రేరణ ద్వారా అభ్యాసన అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. కృత్రిమ మేథ విద్యారంగంలో అమలు చేయడం విప్లవాత్మకమైన ఆలోచన అని, ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విద్యార్థుల స్థాయిలకు అనుగుణంగా సాధనతో పాటు విద్యా బోధన చేస్తుందని, విద్యార్థులు ఈఅవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు.



జన్నారంలో..

జన్నారం : మండలంలోని మురుమడుగు గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్(ఏఐ) కంప్యూటర్ విద్యాబోధనను శనివారం ఎంఈఓ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్యా బోధన చేస్తున్నామన్నారు. ఈ కంప్యూటర్ విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజేందర్, ఎంపీపీస్ మురియుడుగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్, రాజన్న, అంకుష్ ఆరుపతి, రూప్ సింగ్, సురేష్ షకీరా పాల్గొన్నారు.

గని కార్మికుల వసతుల కల్పనపై దృష్టి సారించాలి

● ఇందారం-1ఏ గని సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-జైపూర్

ఇందారం గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే కాకుండా గనిపై వసతుల కల్పనకు అధికారులు హామీ ఇచ్చినట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. శనివారం ఇందారం-1ఏ గని సందర్శించిన నాయకులు గని పరిధిలో గల అన్ని డిపార్ట్‌మెంట్లలో పని చేస్తున్న కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూగర్భంలో కార్మికులకు అందుబాటులో పని ముట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా కార్మికుల సౌకర్యార్థం నిర్మాణంలో ఉన్న షెడ్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఉపరితల గని కార్మికుల వాహణాలు నిలుపుకోవడానికి అవసరమైన షెడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయాలపై సంబంధిత గని అధికారులతో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో అధికారులతో కలిసి చర్చించి సత్వర చర్యలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందారం-1ఏ గని సందర్శించిన వారిలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా ఉన్నారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి నవీన్‌రెడ్డి, అగ్గు శ్రీకాంత్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు పెద్దయ్య, గండి సురేష్, శ్రీకాంత్, వెంకటేశ్, కేషవ్, మహేష్, రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



గని ఆవరణలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో శనివారం మాన్యశ్రీ కాన్షీరామ్ 90వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బీఎస్పీ మండల అధ్యక్షుడు పెందోర్ ఆంకుష్ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బహుజన సమాజాన్ని ఏకం చేయడం కోసం సైకిల్ యాత్రను చేపట్టాడన్నారు. బహుజన రాజ్యాన్ని స్థాపించి, దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ఒక మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరాం పోరాటాలే స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామారాజ్, బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వావలకర్ శివాజీ, దళిత సంఘాల నాయకులు కాంబ్లే ఉత్తం, భవలే సత్యానంద్, పరత్ వాగ్ దత్త, ఆచార్య దత్త పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ఎస్ఐ రాధికతో పాటు సిబ్బంది గౌరవ వందనంతో ఎస్పీకి స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్‌కు సంబంధించిన కేసులకు పలు వివరాలను ఎస్ఐని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణలో డీఎస్పీతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల్లో భాగంగా పోలీస్ సిబ్బంది కఠినంగా వ్యవరించాలని ఎట్టి పరిస్థితుల్లో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం లేకుండా ప్రతి గ్రామంలో యువకులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ఆ గ్రామ పెద్దలకు తెలియజేయాలని అన్నారు. మొదటిసారిగా తమ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఎస్పీని గ్రామ ప్రముఖులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణ గ్రామ ప్రముఖులు గోవర్ధన్‌రెడ్డి, రామన్న యాదవ్ సతీష్ అయ్యా పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఆడె గజేందర్



నేరడిగొండ : ఎస్పీని సన్మానిస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ : నూతనంగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అఖిల్ మహాజన్‌ను శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వసంత్‌రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, జాదవ్ కపిల్, బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు ఎండీ సద్దాం పాల్గొన్నారు.

పార్టీల ప్రతినిధులు బీఎల్ఓస్‌ను నియమించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్ఓస్‌ను నియమించుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఓటరు జాబితా ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనల మేరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఫారం 6,7,8పై చర్చించారు. 6 ఫారంలో 224, 7లో 40, 8లో 1054 పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మార్చి 21లోగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని బర్సాన్ పటార్ గ్రామానికి చెందిన సోన్‌కాంబ్లే విద్యాసాగర్(57) శనివారం చేనులో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. అయినా ఫలితం లేకపోయింది. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. కొడుకు కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హత్యాయత్నం చేసిన దుండగులు అరెస్ట్



నవతెలంగాణ-జైనథ్

కత్తితో పొడిచి హత్యాయత్నం చేసిన దుండగులను పోలీసులు అరెస్ట్ చేవారు. శనివారం జైనథ్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై పురుషోత్తం వివరాలను తెలియజేశారు. బోరజ్ మండలంలోని గూడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం 7 గంటలకు అజయ్, అశోక్‌ను కుమ్ర విష్ణు, మరి కొంతమంది కత్తితో పొడిచి హత్యయత్నం చేశారు. దీనిపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి శనివారం హత్యాయత్నం చేసిన కుమ్ర విష్ణు, చిలక సంకల్ప్‌ను గూడ గ్రామంలో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి బైక్, హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

ప్రాథమిక పాఠశాలకు టీవీ అందజేత

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని తేజాపూర్ ప్రాథమిక పాఠశాలకు శనివారం ఎంఈఓ భూమారెడ్డి, ఉపాధ్యాయులు టీవీని అందజేశారు. పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశంలో భూమారెడ్డి రూ.11 వేలు, ఉపాధ్యాయులు రూ.3 వేలు మంత్తం రూ.14 వేలతో టీవీ కొనుగోలు చేసి పాఠశాల విద్యార్థుల వినియోగానికి అందజేశారు. తల్లిదండ్రుల సమావేశంలో ఎంఈఓకు, ఉపాధ్యాయులకు పలువురు కృజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ మాస్టర్ సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు పవన్, నిరోష, కాంప్లెక్స్ హెడ్ మాస్ట్రెస్ మణిలత, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీపై గ్రామసభ

నవతెలంగాణ-నార్నూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా శనివారం ఖంపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. 2023 నుండి 2924 వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ సర్వే బృందం సర్వే చేసి పనులపై ఆరా తీశారు. జాబ్ కార్డులు ఉన్న యువకులకు, రైతులకు ఉపయోగం పడే పనులు చేయాలని కోరారు. అదే విధంగా ఉపాధి హామీతో రోడ్లు నిర్మించాలని డిఆర్పికి దళిత జిల్లా నాయకులు జాదవ్ శేఖర్ డీఆర్పీ సూచించారు.

మహిళా పోలీసులతో పెట్రోలింగ్

నవతెలంగాణ-నిర్మల్ రూరల్

మహిళా దినోత్సవం రోజు నుంచి నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మహిళా అధికారులతో వారంలో ఒక రోజు పెట్రోలింగ్ చేయిస్తున్నారు. అందులో భాగంగా నిర్మల్ రూరల్ పోలీస్‌స్టేషన్ లోని మహిళా కానిస్టేబుల్‌లు శనివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేసి డ్రంక్ డ్రైవ్ నిర్వహించారు.

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తలమడుగు

పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి మండలంలో ఎలాంటి నేరాలు జరుగుతాయి, ఎన్ని రైల్వేస్టేషన్లు, సరిహద్దు చెక్‌పోస్టులు ఉన్నాయని ఎస్సై అంజమ్మను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డిఎస్పి జీవన్‌రెడ్డి, రూరల్ సీఐ ఫణిధర్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

నవతెలంగాణ-తాండూర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బెల్లంపల్లి మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద దహనం చేసిన ఘటనలో బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ అబ్జలొద్దీన్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య ఫిర్యాదుపై బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సబ్బని అరుణ్, ఎండీ అలీ, తాళ్లపెల్లి మల్లయ్య, కాంపెల్లి రాజం, మద్దెల గోపి, గోగర్ల సత్యనారాయణ, ధర్మేందర్, రంగ రమేష్, దాగం చరణ్ సందీప్, పైడిమల్ల చంద్రశేఖర్, ఖలీం, శ్రావణ్, సతీష్‌పై బెల్లంపల్లి 2టౌన్‌లో కేసు నమోదు చేశామని తెలిపారు.

గ్రూప్-2 విజేతకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో విజేతగా నిలిచిన ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన శ్రీరామ్ శివకృష్ణను జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి సత్కరించారు. రాష్ట్రస్థాయిలో 19వ ర్యాంకు, జోనల్ స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించినందుకు ఆయనను అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాకు చెందిన శివకృష్ణ గ్రూప్-2లో ప్రతిభ సాదించడం సంతోషంగా ఉందని గ్రూప్-3లో కూడా రాష్ట్రస్థాయిలో 12వ ర్యాంకు సంపాదించడం జిల్లాకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో శివకృష్ణ తల్లిదండ్రులు వాణిశ్రీ, సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు శిరీష్ శర్మ, కమిటీ ప్రముఖులు పిన్న వివేక్, డాక్టర్ రమేష్, ఎకరాల శ్రీనివాస్, గడ్డల వెంకటేశం, డాక్టర్ మధు, సత్యనారాయణ, సుధాకర్, నారాయణమూర్తి, ప్రమోద్, గణేష్ పాల్గొన్నారు.